కేటీఆర్‌తో..మన్నె గోవర్ధన్‌రెడ్డి దంపతులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్‌ను ఖైరతాబాద్ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి గురువారం తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు నిరంతరం అండగా ఉండాలని కేటీఆర్ సూచించారు. – బంజారాహిల్స్,నవంబర్ 7

ఐఎంఏ తెలంగాణ
అధ్యక్షుడిగా డా.దువ్వూరు
రేపు ప్రమాణస్వీకారం

బంజారాహిల్స్,నవంబర్ 7: నగరానికి చెందిన ప్రముఖ ఈఎన్‌టీ వైద్య నిపుణులు డా.దువ్వూరు ద్వారకానాథ్‌రెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఈనెల 9న ప్రమాణస్వీకారం చేయనున్నారని ఐఎంఏ నార్త్ బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఎంఏ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో నిర్వహించనున్న అంతర్జాతీయ సైంటిఫిక్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో డా.దువ్వూరు ద్వారకానాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పేర్కొన్నారు.

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ స్థానిక మహిళలతో కలిసి మృగవానిలో వన భోజనాని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు అందరూ పాల్గొని సందడి చేశారు. – బండ్లగూడ,నవంబర్ 7

పేదల పాలిట వరం 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్'
చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గోపీనాథ్

ఎర్రగడ్డ, నవంబర్ 7: బాలానగర్, అమీర్‌పేట మండలాల పరిధిలో నివసించే 32 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు మరో ఇద్దరికి సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఈ లబ్ధిదారులకు గురువారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చెక్కులను పంపణీ చేశారు. ఎర్రగడ్డలో జరిగిన ఈ కార్యక్రమంలో మాగంటి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు పేదలపాలిట వరాలుగా మారాయన్నారు. ముఖ్యంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు విశేష ఆదరణ చూరగొన్నాయని గుర్తు చేశారు. లబ్ధిదారులకు పంపిణీ చేసిన చెక్కుల విలువ మొత్తం రూ.33లక్షల 2వేల 712 లు అని మాగంటి వివరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు శ్రీదేవి, నాగమణి, దేవా, సంతోష్, కుమారస్వామి, కిరణ్‌కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ, నేతలు షరీఫ్ ఖురేషీ, జావిద్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ, సయ్యద్ రసూల్, తరుణ్, రాంచందర్, విజయ్, శేఖర్, రాజు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

అంతరాలు లేని సమాజం కోసం కృషి

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

హిమాయత్‌నగర, నవంబర్7: మహత్తర అక్టోబర్ విప్లవం ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ అన్నారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో అక్టోబర్ విప్లవ దినోత్సవ వేడుకలు జరిగాయి. సోషలిస్టు రాజ్య స్థాపకులు లెనిన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1917లో రష్యాలో అక్టోబర్ విప్లవంతోనే శాంతి, సమానత్వం, అక్షరాస్యత,అందరికీ ఉపాధి లభించడంతో మానవళి మనుగడలో మార్పునకు నాంది పలికిందన్నారు. ప్రపంచ పరిణామాల దశ,దిశను మార్చి ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘటన అక్టోబర్ విప్లమని,అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పాటుపడతారనే విశ్వాసం ఇప్పటికీ ప్రజల్లో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు కేవీఎల్, పల్లె నర్సింహ,రాపోలు సుదర్శన్,నాగేశ్వర రావు,శ్రీమాన్, చంద్ర మోహన్ గౌడ్,శ్రీరాములు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో సర్వే అధికారుల నియామకం పూర్తి
జోనల్ నోడల్ ఆఫీసర్‌గా
యూబీడీ డీడీ అనిల్ కుమార్

జూబ్లీహిల్స్,నవంబర్ 7 : జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే అధికారుల నియామకం పూర్తయింది. యూసుఫ్‌గూడకు జీహెచ్ఎంసీ జోనల్ నోడల్ ఆఫీసర్‌గా శేరిలింగంపల్లి అర్బన్ బయో డైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్‌ను నియమిస్తూ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో 19 వ సర్కిల్ నోడల్ ఆఫీసర్‌గా అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట కిషన్ రావు వ్యవహరించనున్నారు. వార్డుల వారీగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు కమల్ (యూసుఫ్‌గూడ), బాల్‌రాజ్ (రహ్మత్‌నగర్), సూపరింటెండెంట్‌లు యాదగిరి (వెంగళరావునగర్), విశ్వపతి (బోరబండ), గోపాలకృష్ణ (ఎర్రగడ్డ) నియమితులయ్యారు. వీరితో పాటు 70 మంది సూపర్‌వైజర్‌లు, 690 మంది ఎన్యూమరేటర్లు ఈనెల రెండో వారం నుంచి పూర్తిస్థాయి సర్వే చేపట్టనున్నారు. రెండోవారం నుంచి స్టిక్కర్ ఉన్న ఇంటికి వెళ్ళి పూర్తిస్థాయి కుటుంబ సర్వే చేపట్టనున్నారు. ఒక్కో ఎన్యూమరేటర్ 150 ఇండ్లను కేటాయించనున్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



పాండు రంగానగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్

అత్తాపూర్, నవంబర్ 7: ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ అన్నారు. పాండురంగానగర్‌లో సీసీ రోడ్డు పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోతులమయంగా మారిన రోడ్లకు శాశ్వత పరిష్కారం కోసం రూ. 20 లక్షలతో సీసీ రోడ్డును వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, లక్కన్‌సింగ్, ఉమాభాయ్, ముఖేష్, బిరాదర్, విజయరాతన్, రాహుల్, బాల కృష్ణ, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, నాయకులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి చేయండి

రహ్మత్‌నగర్‌లో రోడ్ల అభివృద్ధిపై స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, ఈఈ రాజీకుమార్

జూబ్లీహిల్స్: అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. గురువారం యూసుఫ్‌గూడ 19 వ సర్కిల్ ఈఈ రాజ్‌కుమార్‌తో కలిసి డివిజన్‌లోని హనుమాన్ టెంపుల్ లైన్, కార్మికనగర్, బ్రహ్మశంకర్ నగర్, ఇంద్రనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని.. పాక్షికంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ భరత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య
లేకుండా చూడండి

బండ్లగూడ,నవంబర్ 7: మంచినీటిని సక్రమంగా సరఫరా చేయాలని జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు స్థానికులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాలజీ కాలనీ, ఇండస్‌వ్యాలీ,హిమగిరినగర్ తదితర కాలనీలో మంచినీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకుని నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు
పాటిస్తేనే..

హిమాయత్‌నగర్,నవంబర్ 7: రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించే ఆస్కారం ఉంటుందని ట్రాఫిక్ డీసీపీ ఎన్.అశోక్ కుమార్, అదనపు డీసీపీ మహ్మద్ మాజీద్,నారాయణగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ చౌరస్తాలో రాంగ్ రూట్ ప్రయాణం, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపే వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్‌లు ధరించి వాహనాలను నడిపే పలువురి ద్విచక్ర వాహనదారులకు పువ్వులు ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సిగ్నల్స్ జంపింగ్,అతివేగం వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అ జాగ్రత్తగా వాహనాలను నడపవద్దని సూచించారు.



ఆహార ధాన్యాల సాగుపై అవగాహన అవసరం
ఐసీఆర్ఐ డా.స్టాన్‌ఫోర్డ్, డైరెక్టర్ జనరల్ డా. శరవణన్ రాజ్

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 7: వ్యవసాయంలో లింగ సమానత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని ఐసీఆర్ఐ డా.స్టాన్‌ఫోర్డ్, డైరెక్టర్ జనరల్ డా. శరవణన్ రాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని మేనేజ్ అనే సంస్థ సమావేశపు మందిరంలో 10 దేశాల శాస్త్రవేత్తల మూడు రోజుల శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా ఐసీఆర్ఐ డా.స్టాన్‌ఫోర్డ్, డైరెక్టర్ జనరల్ డా. శరవణన్ రాజ్‌లు హాజరై మాట్లాడారు. లింగ ప్రతిస్పందనాత్మక వ్యవసాయ విస్తరణ పరివర్తన పద్ధతులు, విధానాలు అనే అంశాలపై ఐసీఆర్ఐ ఎస్ఏటీ తాత్కాలిక డైరెక్టర్ జనరల్ డా. స్టాన్‌ఫోర్డ్, డైరెక్టర్ జనరల్ డా.శరవణన్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మొత్తం 10 దేశాల నుంచి సౌత్ ఏసియా, ఆఫ్రికన్ సెంటర్ ఫర్ ఫీల్డ్ స్కూల్ కోఆపరేటివ్‌తో సహా సంస్థలతో నుంచి మొత్తం 30 మంది పాల్గొన్నారు. వ్యవసాయం, వివిధ పంటల అభివృద్ధి, తదితర మౌలిక అంశాలపై పలువురు రూపకర్తలు, పరిశోధకులు, అభ్యాసకులు, అభివృద్ధి భాగస్వాములతో సహా కీలకమైన వాటాదారులు మధ్య డైనమిక్ సంభాషణ అవసరమన్నారు. దీని ద్వారా మహిళా రైతులకు సాధికారత కల్పించడానికి వ్యవసాయ విస్తరణ, సలహా సేవల (ఇఏఎస్) పంపిణీలో విప్లవాత్మక మార్పులు చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమాల రూపకల్పన, అవసరమైన వ్యవసాయ పరిజ్ఞానం సాంకేతికతలు, వనరులకు పరిమిత మహిళల మేనేజ్‌మెంట్ డా.వినీతా కుమారి, ఎవిడెన్స్ మాడ్యూల్ లీడ్ పాల్గొని చర్చించారు.

సర్వే సిబ్బందికి సహకరించండి
కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

కార్పొరేటర్ రాజ్‌కుమార్ నుంచి వివరాల అనంతరం ఆయన నివాసానికి స్టిక్కర్ వేస్తున్న డీసీ జాకియా సుల్తానా, అధికారులు

జూబ్లీహిల్స్,నవంబర్7: ఇంటింటికీ వచ్చే కుటుంబ సర్వే సిబ్బందికి సహకరించాలని యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ కోరారు.గురువారం యూసుఫ్‌గూడ డివిజన్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా అధికారులు చేపట్టిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పాల్గొన్నారు. శ్రీకృష్ణానగర్‌లోని కార్పొరేటర్ నివాసంలో19వ సర్కిల్ డీసీ జాకియా సుల్తానా, అధికారులతో కలిసి కార్పొరేటర్ కుటుంబ వివరాలను నమోదు చేసి ఇంటి గోడపై సర్వే స్టిక్కర్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్, ఈఈ రాజ్‌కుమార్, డీపీఓ వెంకట కిషన్ రావు, ఏఎంసీ కమల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో
రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్

ఖైరతాబాద్ : స్టూడెంట్స్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ హ్యూమనిటీ (షోద్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి, విద్యార్థి సేవా సమితి, ఏబీవీపీ సహకారంతో ఈ నెల 9న జేఎన్‌టీయూ ఐసీఎస్ఎస్ఆర్‌లో రీసెర్చ్ స్కాలర్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాంక్లేవ్‌కు సంబంధించిన బ్రోచర్లను ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బి. రాజ్, షోద్ నేషనల్ కో కన్వీనర్ కృతిక, రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా షార్ డైరెక్టర్, శాస్త్రవేత్త రాజరాజన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కార్యదర్శి ప్రొఫెసర్ మనీష్ ఆర్. జోషి హాజరవుతున్నారని, మేధావులు, పరిశోధకులు పాల్గొన్ని తమ అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు.

ఇంటర్ స్కూల్ కాంపిటీషన్‌లో భాగంగా కులీ కుతుబ్ షా స్టేడియంలో నిర్వహించిన ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, రన్నింగ్, చెస్ పోటీల్లో టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు.–మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్

నారాయణగూడలోని భూలక్ష్మి ఆలయంలో గురువారం ఆకాశదీప ప్రజ్వలన చేస్తున్న శ్రీనివాస ప్రసాద్ గౌడ్. తదితరులు –హిమాయత్‌నగర్

నేడు విద్యుత్
ఉండని ప్రాంతాలు

ఎర్రగడ్డ, నవంబర్ 7: ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బోరబండ ఏరియాలోని ఎన్ఆర్ఆర్ పురం సైట్–3 కాలనీ, నూర్ మసీదు, జ్యోతినగర్, సునీల్‌నగర్, నాట్కో స్కూల్ ఏరియా, హైటెక్ హోటల్ పరిసరాలు, జయవంతినగర్, పెద్దమ్మనగర్, అన్నానగర్, లంబాడి బస్తీ ప్రాంతాలకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామారావునగర్, స్నేహపురి కాలనీ ప్రాంతాలకు విద్యు త్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ పరిధిలో..

జూబ్లీహిల్స్: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

కులగణనలో ఎన్‌సీఎన్ఆర్
కోడ్ పొందుపర్చాలి

ఖైరతాబాద్, నవంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగణనలో నోక్యాస్ట్ నో రిలీజన్ (ఎన్‌సీఎన్ఆర్) కోడ్‌ను కూడా పొందుపర్చాలని కుల నిర్మూలన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ వహీద్, డీఎల్ కృష్ణ చందర్‌లు కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 1971 నుంచి కుల నిర్మూలన సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కులం, మతం లేని, ఆధునిక, అభ్యుదయ సమాజం ఏర్పాటు కోసం కృషి చేస్తోందన్నారు.

రేపటి నుంచి రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్
జాతీయ సదస్సులు

ఖైరతాబాద్: రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, కాన్ఫడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి ఖాజాగూడలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో 11వ అసోసియేషన్ జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కన్వీనర్, మాజీ డీసీపీ బద్రినాథ్ రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధి, సామాజికవేత్త వీవీ రావుతో కలిసి వివరాలను వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం చొరవతో గ్రేటర్ వ్యాప్తంగా పదివేల కాలనీ అసోసియేషన్లు ఏర్పడ్డాయని, వాటికి గుర్తింపు సైతం ఇచ్చారన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్టులు
సృజనాత్మకతను వెలికి తీస్తాయి
విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంకటేశం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వెంకటేశం, రోహిణి

ఖైరతాబాద్, నవంబర్ 7 : సైన్స్ టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్లను సోమాజిగూడలోని రాజ్‌భవన్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా, మాజీ అధ్యక్షులు బీఎన్ రెడ్డి, కోయ వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మట్లాడుతూ గత 30 ఏండ్లుగా ఈ టాలెంట్ టెస్టులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శామ్యూల్‌రాజ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ కార్యదర్శి వరప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు రజనీ, సోషల్ మీడియా కన్వీనర్ ఎస్పీ లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, నాయకులు వై. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర సర్వే
కోకాపేటలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

కోకాపేటలో ఇంటింటి సర్వేను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

మణికొండ, నవంబర్ 7: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలను ప్రజల సహకారంతో పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో బుధవారం నిర్వహించిన ఇంటింటి సర్వేను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలతో ముచ్చటించి సర్వేలోని పలు ప్రశ్నలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లంతా విధి నిర్వహణలో ఎలాంటి లోపాలను చేయకుండా నిబంధనల ప్రకారం, సర్వేలను చేపట్టాలని సూచించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అపార్టుమెంటుల్లో నివాసముంటున్న ప్రజల వివరాలను సేకరించడంలో ఎన్యూమరేటర్లకు కొంత ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, ఇలాంటి ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయబాబు, డీఈ నరేశ్, ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎంజీఐటీ విద్యార్థులు

మణికొండ, నవంబర్ 7: సైబర్ నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మహాత్మాగాంధీ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల(ఎంజీఐటీ) ప్రిన్సిపాల్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మహారాజ్‌పేట గ్రామంలో నిర్వహించిన ఆన్‌లైన్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్‌నేరాలు, మహిళా సాధికారతపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సైబర్ నేరాలపై వచ్చే సమస్యలు, కొత్త నెంబర్ నుంచి వచ్చే మేసేజ్‌లు కానీ, ఏదైనా లింకులు వస్తే వాటి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధికారి డా.జి.బాల్‌రెడ్డి, అధ్యాపకులు డా.యం.రవిచందర్, ఎ.అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై
టాస్క్‌ఫోర్స్ దాడులు
13మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

బంజారాహిల్స్,నవంబర్ 7: ఫిలింనగర్, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొనసాగుతున్న పేకాట శిబిరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 13మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మధురానగర్‌కు చెందిన వెన్నపూసల మల్లారెడ్డి(35) అనే వ్యక్తి కొంతకాలంగా ఫిలింనగర్ రోడ్డు నంబర్ 8లోని ప్లాట్ నెంబర్ బీ–29 బిల్డింగ్‌లోని ఎఫ్ 1 ప్లాట్‌లో పేకాట శిబిరం నడిపిస్తున్నాడన్న సమాచారం అందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాడుతున్న నిర్వాహకుడు మల్లారెడ్డితో పాటు ఫల్గుణరావు(30), ఉప్పు మాల్యాద్రి(54), కురిటి శ్రీనివాస రావు(62), గిరమైన నాగరాజు(32) అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారివద్దనుంచి రూ.1,06లక్షల నగదు స్వాధీనం చేసుకుని ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.

మరో ఘటనలో ..

జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న మహ్మద్ నయీముద్దీన్(63) అనే వ్యక్తి ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు చేసిన పోలీసులు 8మంది పేక